

3

## ఇష్టపడి చదవండి లక్ష్యాన్ని సాధించండి

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




శుక్రవారం 27-2-2026 పేజీలు : 10

# జనగణనకు వేళాయె..



మెదక్, ఫిబ్రవరి 26 :

దేశ వ్యాప్తంగా చేపట్టనున్న జనాభా లెక్కల్లో భాగంగా జిల్లాలో అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ఏప్రిల్ నుంచి జనాభా లెక్కలను ఆరంభించనున్నారు. ముందుగా ఇళ్ల సంఖ్య నమోదు చేసిన తర్వాత ఒక్కో ఇంటిలో నివాసం ఉంటున్న జనాభాను లెక్కించను న్నారు. దీనికి సంబంధించి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్యూమరేటర్లుగా ఉపాధ్యాయులను నియ మించను న్నారు. వీరికి శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్ల ఎంపిక పూర్తి చేశారు. దేశవ్యాప్తంగా 2011లో 16వ జనగణన చేపట్టారు. ప్రతీ పది సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. 2011 తర్వాత 2021లో జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉండగా, అదే సమయంలో కరోనా వైరస్ దేశ వ్యాప్తంగా వ్యాపించింది. ఈ కారణంగా జనాభా లెక్కలు చేపట్టలేదు. కరోనా 2022లో ముగిసినప్పటికీ, ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగడం, ఆ తర్వాత 2024 జూన్‌లో పార్ల మెంట్ ఎన్నికలు జరిగాయి. త్వరితగతిన జనాభా లెక్క లు చేపట్టాలని ఆయా పార్టీలు, వర్గాల నుంచి డిమాండ్లు వచ్చాయి. దీంతో ఎట్టకేలకూ గత ఏడాది వేసవిలో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో 2026లో జనాభా లెక్కలు చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈసారి ఎస్సీ, ఎస్టీల లెక్కలతోపాటు బీసీల జనాభా పరంగా లెక్కలు తీస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చిన విషయం తెలిసిందే. దీంతో జిల్లాలో జనాభా లెక్క లు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఘనంగా విశ్వకర్మ దిశ దశ
# చైతన్య యాత్ర ప్రారంభం

-విశ్వకర్మల సమస్యలు ప్రభుత్వశీ దృష్టికి తీసుకెళ్లేందుకు కదిలిన చైతన్య రథం

-ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహాచారి

-అంతారం నుండి మంచిర్యాలకు బయలుదేరిన చైతన్య రథయాత్ర

- హైదరాబాద్ నడిబొడ్డున ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ

-ముఖ్యఅతిథిగా బీసీ కుల సంఘాల జేపీసీ చైర్మన్ కుందారం గణేష్ చారి

5 లో..

మెదక్ కౌడిపల్లి (ప్రజాజ్యోతి )ఫిబ్రవరి 26 :

కౌడిపల్లి మండలోని అంతారం గ్రామంలో ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ దిశ దశ చైతన్య యాత్ర కార్యక్రమశీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ కుల సంఘాల జేపీసీ చైర్మన్ కుందారం ...





2 లో..

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు
# ప్రజలకు చేరాలి

**మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 26: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.నూతన కలెక్టర్ కలెక్టరేట్ కు చేరుకోగానే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్డీవో రమాదేవి పూలమొక్క అందించి స్వాగతం పలికారు.

# భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి

### -మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 26:**
భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు నిండుగా ప్రజలపై ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.గురువారం రామాయంపేట పట్టణంలోని కోమటిపల్లిలో శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ సహిత శివ పంచాయతన స్వామి దేవాలయ పున: నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు మెదక్ జిల్లా ప్రజలందరిపై నిండుగా ఉండాలని,అందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పద్మ దేవేందర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామా యంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు కొక్కు ప్రవీణ్, చౌదరి చరిత,మద్దెల మాధవి రమేష్,నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, ఉమ మహేశ్వర్ , హస్నోద్దిన్, శ్రీకాంత్ సాగర్,శ్రవణ్ గౌడ్,పాతూరి.సాయి, శ్రీనివాస్ నాయక్, వంజరి మహేష్, పొల్కశీ నాగార్జున, రొయ్యల మధుకర్, మర్కు రాజు సాగర్, పోచమ్మల అశోక్, అల్లాడి వెంకటేష్, మేక్కొండ వంశీ సాగర్, సరాఫ్ నిఖిల్,తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారుల ప్రజా బాట

### బొంతపల్లిలో రైతులతో ముఖాముఖి

### - అధిక లోడ్ నివారణకు రూ.4 కోట్లతో రెండు 8 ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్ లు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతిః**
గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజా బాట పట్టారు. పటాన్ చెరు డివిజన్ విద్యుత్ ఇంజినీరింగ్ అధికారి భాస్కరరావు గురువారం ఉదయం గ్రామంలో రైతులు, ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నేరుగా రైతుల పొలాల్లో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వేసవి కాలంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని బొంతపల్లి, గుమ్మడిదల సబ్‌స్టేషన్ లో అధిక లోడ్ సమస్య తలెత్తకుండా రూ.4 కోట్ల వ్యయంతో రెండు 8 ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్ ల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.రైతుల విజ్ఞప్తి మేరకు కనుకుంట పరిధిలో రూ.15 లక్షలతో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు. ట్రాన్స్‌ఫార్మర్ లు లైన్ల మరమ్మతులు వేగవంతం చేసి వ్యవసాయానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.గ్రామాల్లో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భాస్కరరావు హామీ ఇచ్చారు. సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ఏడీఈ దుర్గాప్రసాద్, బొంతపల్లి ఏఈ రవీందర్ తదితరులు, గ్రామస్తులు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఓసీ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన

### పోలీస్ శాఖ ఆధీనంలో నిర్వహించబడతాయి - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు





**మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 26:**
మెదక్ జిల్లా పోలీస్ శాఖకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ ) కు సంబంధించిన రెండు పెట్రోల్ బంకులు మంజూరయ్యా యని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.ఈ రెండు పెట్రోల్ బంకుల్లో ఒకటి శంకరంపేట్ (ఆర్) మండల కేంద్రంలో, రెండవది మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన (అవుసులపల్లి గ్రామ పరిధిలో) ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.శంకరంపేట్ (ఆర్) మండల కేంద్రంలో మంజూరైన పెట్రోల్ బంకు నిర్మాణ పనులు ప్రస్తుతం పురోగతిలో ఉండగా, గురువారం అవుసులపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ రెండు పెట్రోల్ బంకులు పూర్తిగా పోలీస్ శాఖ ఆధీనంలో నిర్వహించబడతాయని, నిర్మాణ పనులు పూర్తైన అనంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగు తుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, రంగానాథ్, సీఐలు జార్జ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, ఆర్ఐ శైలందర్, రామకృష్ణ, ఎసైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

### మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 26:**
ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.నూతన కలెక్టర్ కలెక్టరేట్ కు చేరుకోగానే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్డీవో రమాదేవి పూలమొక్క అందించి స్వాగతం పలికారు.గురువారం మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యత చేపట్టిన కలెక్టర్ కు జిల్లా అధికారులు జిల్లా అధికారులు పూల మొక్కల తో స్వాగతం పలికి మర్యాదగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను నెరవేర్చుతూ , ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల గురించి డీఈఓ ను, ఇంటర్ విద్యాధి కారిని అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్ ఓ భుజంగరావు, జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.


# పదవ తరగతి మూల్యాంకన కేంద్రం ఏర్పాటు పట్ల పిఆర్టియు హర్షం

**మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 26:**
మెదక్ జిల్లా కేంద్రంలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రం ఏర్పాటు పట్ల పిఆర్టియు హవేలీ ఘనపూర్ మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది.మెదక్ జిల్లా ఉపాధ్యాయుల చాలా సంవత్స రాల నుండి ఉన్న కోరిక పదవ తరగతి మూల్యాంకన కేంద్రం ఈ సంవత్సరం ఏర్పాటు చేయడం పట్ల పిఆర్ టియు హవేలీ ఘనపూర్ మండల శాఖ హర్ష వ్యక్తం చేసింది. గురువారం రోజు మండల కేంద్రంలో పిఆర్టియు రాష్ట్ర శాఖ అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు మెదక్ జిల్లా నుండి ఉపాధ్యాయులు స్పాట్ వాల్యుయేషన్ గురించి బిహెచ్ ఇఎల్ జ్యోతి విద్యాలయంకు వెళ్లేవారని ఈ సంవత్సరం నుండి స్పాట్ వాల్యుయేషన్ మెదక్ లో ఏర్పాటు చేయడం పట్ల ఉపాధ్యాయులకు ఆ బాధ తప్పిందని వారు అన్నారు. మూల్యాంకన కేంద్రానికి కృషి చేసిన కలెక్టర్ కి మరియు మెదక్ జిల్లా విద్యాధికారి విజయకి విద్యాశాఖ అధికారులకు మరియు దీనికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావుకి, పిఆర్ టియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన.కార్యదర్శులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి మరియు పిఆర్టియు మెదక్ జిల్లా శాఖకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో మండల జిల్లా బాధ్యులు త్యార్ల శ్రీనివాస్ , రాజేందర్ రెడ్డి శశి కుమార్ సుభాష్, నరేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.



# అన్నదాతపై సర్కారు నిర్లక్ష్యం


**- రైతు భరోసా, బీమా ఊసేది-ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి విమర్శించారు. గురువారం పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'వ్యవసాయ యాంత్రీకరణ పథకం' కింద రాయితీపై యంత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.**నాడు భరోసా.. నేడు నిరాశ:**గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుత పాలనలో రైతులకు కనీస మద్దతు అందడం లేదని, సబ్సిడీల ఊసే లేదని దుయ్యబట్టారు. గతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.**రాయితీ యంత్రాల పంపిణీ:**అనంతరం రైతులకు రాయితీపై అందజేసిన వ్యవసాయ యంత్రాలను స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆమె పంపిణీ చేశారు. రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని సాగు వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నియోజకవర్గంలోని రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ






**జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ ):** నియోజకవర్గ పట్టణ కేంద్ర పరిధి లోని స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డీఈవోగా ఎం. వైష్ణవి, ఎంఈఓ డి.పూజ, ప్రిన్సిపాల్ గా ఎస్.తుల్జారాం, మిగతా విద్యార్థులు టీచర్లుగా తమ విధులను నిర్వర్తించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య బహుమతులు ప్రధానం చేయడం జరిగింది తదుపరి వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారం ఎంతో ముఖ్యమని తెలియజేశారు మరియు విద్యార్థులు జీవితంలో లక్ష్యాల వైపు అడుగులు వేస్తూ తమ గమ్యస్థానాలను చేరుకోవాలని ఉన్నతమైన ఆశయాలతో కూడిన జీవితం గడపాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాణిక్యమ్మ నాగలక్ష్మి శివశంకర్ నర్సింలు అరుణ స్వరూప మందాకిని అనిత సువర్ణ సోని లక్ష్మి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివాలయ మందిర ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం

**-పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎమ్మెస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ బిఆర్ఎస్ నాయకులు**



**జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ ):**
జహీరాబాద్ మండలం, గోవింద్ పూర్ గ్రామంలో శ్రీ శివాలయ మందిర ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ సర్పంచ్ కవిత వెంకట్ ఆహ్వానం మేరకు కార్యక్రమం లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎమ్మెస్ చైర్మన్ శివ కుమార్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లు విజయ్ కుమార్, పెంటా రెడ్డి జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, ఝరాసంగం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ కేతకి ఆలయ టెంపుల్ చైర్మన్ నర్సింహా గౌడ్, సర్పంచులు, మచ్చేందర్, గోవర్ధన్ రెడ్డి, భీంరావ్, శ్రీనివాస్ అరుణ్ కుమార్, మాజీ సర్పంచులు, జగదీశ్ చిన్న రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కరుణ్ రాజ్, రాజు మండల బిసి ,ఎస్టీ సెల్ అధ్యక్షులు అమీత్ కుమార్ ,హీరు రాథోడ్, గోవింద్ పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యకులు వీర్ శెట్టి, హోతి బి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పర్వేజ్ , నాయకులు నర్సిములు, చెంద్రన్న, ఖలీల్ సుభాష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుడు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి ఘననివాళులు

**-అర్పించిన ఉమ్మడి మెదక్ జిల్లా డి సి యం ఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్**

**బిఆర్ఎస్ నాయకులు**



**జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ ):**
జహీరాబాద్ మండలం, హోతి (బి) గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ దాసరి మచ్చేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుడు సిరిసిగా లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారికి ఘననివాళులు అర్పించి వారి తల్లిదండ్రులను మరియు కుటుంబ సభ్యులు సిరిసిగా జగన్, సిరిసిగా శ్రీనివాస్ లను సన్మానించిన ఉమ్మడి మెదక్ జిల్లా డి సి యం ఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లు విజయ్ కుమార్, పెంటా రెడ్డి జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడం పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి , ఝరా సంగం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,మాజీ కేతకి ఆలయ టెంపుల్ చైర్మన్ నర్సింహా గౌడ్, సర్పంచులు గోవర్ధన్ రెడ్డి, భీం రావ్, శ్రీనివాస్, అరుణ్ కుమార్ మాజీ సర్పంచులు, జగదీశ్, చిన్న రెడ్డి ఈశ్వర్ రెడ్డి, కరుణ్ రాజ్, మండల బిసి, ఎస్టీ సెల్ అధ్యక్షులు అమీత్ కుమార్, హీరు రాథోడ్ హోతి బి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పర్వేజ్ పటేల్, ఉప సర్పంచ్, నాగ లక్ష్మి విష్ణు, నాయకులు ప్రసాద్, రవి మహమూద్ సాబ్, ప్రభు, ఖలీల్, సాలోమన్ కుమార్, రాజేందర్, చింటూ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదవండి లక్ష్యాన్ని సాధించండి

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే ప్రత్యేక తరగతులు ప్రారంభం**

**-8 వేల మంది విద్యార్థులకు సొంత నిధులచే ప్రత్యేక మోటివేషన్ క్లాసులు.. పరీక్షా సామాగ్రి పంపిణీ**




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:**
ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి.. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో పటాన్ చెరు, జెపి కాలనీ డివిజన్ తో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ఇంద్రేశం మున్సిపాలిటీ, పటాన్ చెరు మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 3 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి పరీక్ష సమయంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రయ్యచే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇంట్లో ఫోన్ లు టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సొంత నిధులచే కొనుగోలు చేసిన పరీక్ష మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర రావు నాయక్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల హెడ్ మాస్టర్ లు కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అమర వీరుడు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి ఘననివాళులు

**జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ ):** నియోజకవర్గము జహీరాబాద్ మండలం, హోతి (బి) గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జహీరాబాద్ తాలూకా జేఏసీ ఆధ్వర్యం లో తెలంగాణ ఉద్యమ అమర వీరుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన జహీరాబాద్ ముద్దు బిడ్డ సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్. పెద్దగొల్ల నారాయణ హాజరై అమర వీరుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు చిరస్మరణీయ మని, వారి ఆశయాల సాధన కోసం సామాజిక న్యాయం దిశగా నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల హక్కుల పరిరక్షణలో ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. రెండు సార్లు ప్రభుత్వాలు మారినప్పటికీ అమర వీరులు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్, మరియు న్యాలకల్ మండలం బసంత్‌పూర్ గ్రామానికి చెందిన ఈశాన్ రెడ్డి ల స్ఫూర్తి విగ్రహాలు ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలను స్మరించుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు.



ప్రస్తుతం ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న అమరుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని కొండపురం నర్సిములు అన్నారు. హోతి (బి) గ్రామంలో సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ విగ్రహం, అలాగే బసంత్ పూర్ గ్రామంలో ఈశాన్ రెడ్డి ల విగ్రహం ఏర్పాటు చేసి, ప్రభుత్వం అధికారికంగా గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు కొండపురం నర్సింలు ,ప్రధాన కార్యదర్శి శంకర్ సాగర్, విశ్వనాథ్ యాదవ్, మదినం శివ ప్రసాద్, వడ్డే శేఖర్, బీసీ మైనారిటీ లీడర్ మొహమ్మద్ ఇమ్రాన్, చెన్న బసవ, సంగారెడ్డి, బాలకృష్ణ, దశరథ్ ప్యార్లా, రాజ్ తుముకుంట, రాజీవ్ కుమార్, విజయ్ కుమార్, గొల్ల నర్సింలు, తదితరులు పాల్గొని అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 26 :** పాపన్నపేట్ మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు శ్రీశైలం వివాహం మమతతో గురువారం రామతీర్థంలో గ్రామంలో ఘనంగా జరిగిది. ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి, మండల నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులుఎరుకల. భూమయ్య కుమార్తె నిశ్చితార్థంకు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్,పాపన్నపేట్ సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి. జగన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ గురుమార్తి గౌడ్, నాయకులు సోములు, దుర్గయ్య, బాబా గౌడ్,అంటోని,మాణిక్య రెడ్డి,చంద్రశేఖర్,నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సారెడ్డి చొరవతో 32 పల్లి పరిశ్రమ నుంచి కొండాపూర్ పరిశ్రమల వరకు 100 పీట్ల రోడ్డు ఏర్పాటు

**- నర్సారెడ్డి కృషితోనే త్వరలో రోడ్డు పనులు ప్రారంభం గ్రామ సర్పంచ్ రాము యాదవ్**

**మనోహరాబాద్, ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి ):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి పారిశ్రామిక ప్రాంతానికి రోడ్డు మంజూరు కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చొరవతో టి జిఐఐసీ ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామిక వాడతో నుంచి కొండాపూర్ వరకు 100 ఫీట్ల రోడ్డు టెండర్ రావడంతో గ్రామ సర్పంచ్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సర్పంచ్ రాము యాదవ్ మాట్లాడుతూ అన్న అంటే నేను



ఉన్నాను నరసన్న అనే విధంగా ఉన్న వ్యక్తి నిధులతో ముప్పిరెడ్డిపల్లి టీజీఐసీ ఆరిశ్యక వాడ నుంచి కొండాపూర్ పారిశ్రామిక వాడకు వంద ఫీట్ల రోడ్డు మంజూరు చేయడంతో నర్సారెడ్డికి గ్రామ సర్పంచ్ రాము యాదవ్ ఉపసర్పంచ్ మాధవి వెంకటేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఎల్లవేళలా నర్సారెడ్డి ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వయంకృషితో గ్రామ అభివృద్ధికి తోడ్పడతామని గ్రామ సర్పంచ్ రాము యాదవ్ అన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**రాయికోడ్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):** స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో“అరైవ్ అలైవ్ -- 2026” రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వివేకనంద హై స్కూల్లో నిర్వహించబడింది. విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై చైతన్య కిరణ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బైక్‌పైప్రయాణించేవారుతప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ఉపయోగించాలి, డ్రైవింగ్ చేస్తూ



మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని తెలిపారు. అలాగే వేగంగా వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. పాదచారుల భద్రత, రోడ్డు దాటే విధానం, అండర్ ఏజ్ డ్రైవింగ్ ప్రమాదాలు వంటి అంశాలపై వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నియమాలు పాటించాలని మరియు తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

**కలెక్టర్ ను కలిసి వెల్కమ్ చెప్పిన జర్నలిస్టులు**

**శాలువాతో సన్మానించి పూల మొక్కతో స్వాగతం**





**మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 26:** మీడియా ప్రతినిధులు,జిల్లా అభివృద్ధికి సహకరించాలని,మనం అందరం కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. కలెక్టర్ ఛాంబర్ లో తనను కలసిన మెదక్ జర్నలిస్టులతో కలెక్టర్ ప్రతిమా సింగ్ కొద్ది సేపు మాట్లాడారు. జిల్లా సబ్ కలెక్టర్ గా ఇక్కడ పనిచేసిన అనుభవం తో జిల్లా అధికారుల టీం వర్క్ తో జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచుతా నాని దీమావ్యక్తం చేశారు. సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులను కలెక్టర్ కోరారు. జర్నలిస్టులు శాలువాతో సన్మానించి,పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు,కందిశ్రీనివాస్ రెడ్డి,నాగరాజు, ప్రకాష్,రాజశేఖర్,సురేందర్ రెడ్డి,రఘు,ఊశయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నమ్మిన బంటు రాగం అనిల్ పుట్టినరోజు వేడుకల్లో పులుమామిడి రాజు దంపతులు

**సదాశివపేట ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి :** తన నమ్మిన బంటురాగం అనిల్ జన్మదిన వేడుకలను పిఎంఆర్ క్యాంప్ ఆలయంలో గురువారం పులిమామిడి రాజు దంపతులు శాలువాతో సన్మానించి. కేక్ కట్ మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పులిమామిడి రాజు మాట్లాడుతూ మా అనిల్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని. ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని, వారి కుటుంబ సభ్యులందరూ బాగుండాలాని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు గుణాకర్, అఖిల్, మనోజ్, మాధవి, లక్ష్మి, శశికళ, రాణి, చిన్న (ఆనంద్ ), రాము, మలాన్, సోమ శంకర్ మరియు పి. ఎం ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు. అనిల్ పుట్టినరోజు సందర్భంగా కాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పులి మామిడి రాజు దంపతులు.



## మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**సదాశివపేట ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి:** గచ్చిబౌలి, హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులును గురువారం సంగారెడ్డి గౌరవ శాసనసభ్యులు చింత ప్రభాకర్‌పరామర్శించారు. కుటుంబసభ్యులకుధైర్యంతెలిపారు. అధైర్యపడ వద్దని, ధైర్యంగా ఉండాలని వారికి సూచిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జోగినాథ్ కూడా పాల్గొన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉన్న పార్టీ మండల అధ్యక్షుడుఆంజనేయులు పరామర్శిస్తున్న చింత ప్రభాకర్.



# 10వ తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ టీం సందర్శన

**మండల విద్యాధికారి, ఎన్ శంకర్**



**సదాశివపేట ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి:**
మండలం ఆత్మకూర్ 10వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన కోసం వెరిఫికేషన్ టీం జిహెచ్ఎం-నాగభూషణం గురువారం పాఠశాలనుసందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా టీం సభ్యులు రికార్డులు, మార్కుల నమోదు విధానం, ప్రాజెక్ట్ వర్క్ మరియు ఫార్మేటివ్ అసెస్మెంట్ వివరాలను పరిశీలించారని, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, ప్రోగ్రెస్ రిపోర్టులు మరియు సబ్జెక్ట్ వారీగా మార్కుల ఎంట్రీలను జాగ్రత్తగా పరిశీలించారని,ఇంటర్నల్ మార్కులు పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారని, విద్యార్థుల అకడమిక్ ప్రగతిని మెరుగుపరచడానికి అవసరమైన మార్గదర్శకాలు అందించారని తెలిపారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వెరిఫికేషన్ టీంకు అవసరమైన రికార్డులు సమర్పించారని ఆయన తెలిపారు.. ఆత్మకూరు పాఠశాలలో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కు లు పరిశీలిస్తున్నబృందం.

# విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

**మండల విద్యాధికారి, ఎన్ శంకర్**

**సదాశివపేట ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి:**
మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ లో విద్యార్థుల భద్రత, రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుటకు "అరైవ్-అలైవ్" కార్యక్రమాన్ని గురువారం స్థానిక సీఐ డి.వెంకటేష్ నిర్వహించడం జరిగిందని మండల విద్యా అధికారి ఎన్ శంకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రహదారి నియమాలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత, జాగ్రత్తగా ప్రయాణించే విధానాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు, అదనంగా, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక చర్చలు, ప్రసంగాలు, పోస్టర్ ప్రదర్శనలు మరియు ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించబడతాయని,విద్యార్థులు సురక్షితంగా ప్రయాణించడం ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న వయస్సులోనే రహదారి భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రామకోటయ్య, టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొనాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.రహదారిభద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పట్టణ సీఐ వెంకటేష్.




# ఘనంగా విశ్వకర్మ దిశ దశ చైతన్య యాత్ర ప్రారంభం

**-విశ్వకర్మల సమస్యలు ప్రభుత్వశీ దృష్టికి తీసుకెళ్లేందుకు కదిలిన చైతన్య రథం**
**-ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహాచారి**
**-అంతారం నుండి మంచిర్యాలకు బయలుదేరిన చైతన్య రథయాత్ర**
**- హైదరాబాద్ నడిబొడ్డున ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ**
**-ముఖ్యఅతిథిగా బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి**

**మెదక్ కొడిపల్లి (ప్రజాజ్యోతి )ఫిబ్రవరి 26 :**
కొడిపల్లి మండలంలోని అంతారం గ్రామంలో ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ దిశ దశ చైతన్య యాత్ర కార్యక్రమశీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, రాష్ట్ర మనుమయ సంఘం అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, చిలివ్ చెడు ఎస్ఐ నర్సింలు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వాన్ని సృష్టించిన విశ్వకర్మలు కొన్ని వందల సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు గతంలో ఎంతోమంది నాయకులు, విశ్వకర్మ పెద్దలు వారు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఏనాడు వారి సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. విశ్వకర్మ జాతిలో ఎంతో మంది పెద్దలు రాష్ట్ర నాయకులు ఉన్న జాతికి మెలు చేసేవారు కొందరే అన్నారు.ఆ కొందరిలో ఒకరే కొండోజు నరసింహ చారి అని కొనియాడారు. విశ్వకర్మ జాతి కోసం గత పదిహేళ్లుగా ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ప్రారంభించి విశ్వకర్మ జాతీయుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే నిరంతరం శ్రమిస్తున్నారని మన జాతిలో జన్మించడం విశ్వకర్మ జాతి చేసుకున్న అదృష్టమని అన్నారు. అనంతరం కొండోజు నరసింహ చారి, మాట్లాడుతూ విశ్వకర్మ జాతి కోసం విశ్వకర్మ దిశ దశ చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇట్టి చైతన్య యాత్ర ని 33 జిల్లాల్లో తిప్పుతూ ప్రతి జిల్లాలో విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రభుత్వం



దృష్టికి తీసుకెళ్తామన్నారు. 411 యాక్టులో సవరణ జరిగే వరకూ ఫారెస్ట్ అధికారులతో వడ్రంగి సోదరులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్క రించే వరకు విశ్వకర్మ దిశ దశ చైతన్యయాత్ర కొనసాగుతూనే ఉంటుం దన్నారు.స్వర్ణకారుల వద్ద ఎక్కడైనా అక్రమ దొంగ బంగారం కొన్నారంటూ పోలీసులు భయభ్రాంతులకు గురిచేసి రికవరీలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ దిశా దశ చైతన్య యాత్ర రాష్ట్ర యువజన అధ్యక్షులు అంతోజు నాగరాజు చారి, గంధాల శ్రీనివాస్ చారి, మేడోజు రామరాజు చారి, బిచ్కుంద స్వర్ణకార సంఘం అధ్యక్షులు కృష్ణ చారి, సుంకోజు రమేష్ చారి, కరుణాకర్ చారి, నరేందర్ చారి, సంగమేశ్వర్ చారి, శివ కుమార్ చారి, కమ్మరి కిష్టయ్య చారి, నిరంజన్ చారి, విరాట్ చారి, గోవింద్ చారి,తో పాటు గ్రామ ప్రజలు పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే లో కొల్చారం కస్తూర్బా పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఉమారాణి**





**కొల్చారం (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 26:**
కొల్చారం కస్తూరిబా పాఠశాలలో కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులకు కరాటే బెల్ట్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగిందనీ పాఠశాల ఎస్ఓ ధరణి అన్నారు. గురువారం నిర్వహించిన కరాటే పరీక్షలలో సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కరాటే పరీక్షలకు ముఖ్య అతిథిగా కొల్చారం మండలం ఎంఈఓ ఉమారాణి పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలకు కరాటే ఎంతో అవసరమని అన్నారు.కరాటేలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎంఈఓ ఉమారాణి చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రధానం చేశారు.ఈ కరాటే పరీక్షలకు సీనియర్ కరాటే మాస్టర్ నగేష్, అబ్జర్వర్లుగా నాగేందర్, దినకర్, భూపాల్, గణేష్ పాల్గొన్నారు.విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా కేజీబీవీపీ పాఠశాలలో స్థానిక కరాటే మాస్టర్ మల్లేశం వద్ద శిక్షణ పొందుచున్నారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ఓ ధరణి మరియు పి ఈ టి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన కౌన్సిలర్ ను సన్మానించిన సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు

**సదాశివపేట ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి:**
జహీరాబాద్ మున్సిపల్ 32 వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన శ్రీ మజ్జిగ సుజిత విశ్వేశ్వర్ ని సంగారెడ్డి జిల్లా వీర సేవా లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు వారి సభ్యులు గురువారం కౌన్సిలర్ వారి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు మాట్లాడుతూ భవిష్యత్యులో మరిన్ని ఉన్నత పదవులు రావాలని



బసవేశ్వరుడు సూచించిన మార్గంలో నడవాలని కొనియాడారు, ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, జిల్లా సలహాదారులు అన్నిశెట్టి జయప్రకాశ్, జహీరాబాద్ తాలూకా అధ్యక్షులు అగుర్ శివరాజ్, యువజన అధ్యక్ష కార్యదర్శులు బుగ్గనగారిమల్లికార్జున్,నవీన్‌రామోజీ,మజ్జిగసోదరులనుఘనంగా సన్మానించారు.సుజిత విశ్వేశ్వరుని సన్మానించిన జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు వారి సభ్యులు.

# సంగారెడ్డి చైర్ పర్సన్ అనిత సంతోష్ ను సన్మానించిన ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం నాయకులు

### కెపిఎస్ అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్రశేఖర్

**సదాశివపేట ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి:** మున్సిపల్ చైర్పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కూనవనిత సంతోష్. వైస్ చైర్మన్ షేక్ షఫీ ఆఫీస్ ను టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో ఎంఆర్ఎఫ్ పరిశ్రమ కార్మిక సంఘం నాయకులు బోనకుర్తిమల్లేశం. విట్టల్. నారాయణ. రా చయ్యస్వామి. శ్రీనివాస్ రాజు. కిరణ్. వీరన్న. జైపాల్. నజీర్ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్



ను సన్మానించిన ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం నాయకుడు కొత్తగొల్ల చంద్రశేఖర్ వారిసభ్యులు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

### - సీఐ రేణుక రెడ్డి

**ప్రజా జ్యోతి రేగోడు (ఫిబ్రవరి 26) :-** రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని అల్లాదుర్గ్ సర్కిల్ సీఐ రేణుక ఆధ్వర్యంలో మండల పరిధిలోని మర్పల్లి గ్రామంలో గురువారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సి ఐ మాట్లాడుతూ ప్రతీరోజు రోడ్డు నియమ నిబంధ నలు పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. ఆటో డ్రైవర్లు సమయపాలన పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లను ఉపయోగించొద్దని, ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని చెప్పారు.రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని చెప్పారు. వాటికి ప్రధాన కారణం నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడమేనని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. నాలుగు చక్రాల వాహనాల్లో




ప్రయాణించే వారు సీటు బెల్టు తప్పక వాడాలని, మద్యం తాగి వాహనాలు నడపకూడదని సూచించారు.వాహనదారులు ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై పోచయ్య, ఏఎస్ఐ పెంటయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# శ్రీ గురు పీఠం లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహణ

### గురు పరంపరల ఆశీస్సులతో భక్తులందరూ సుభిక్షంగా ఉండాలి

### - ట్రస్టు చైర్మన్ జి. శివకుమార్ గౌడ్





**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:** గురువులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉండాలనే సంకల్పంతో మెదక్ జిల్లా శివంపేట మండలం గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠం నిర్మించామని,గురు పరంపరల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, చైర్మన్ జిన్నారం పెద్దగొని జి.శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి మరియు షిరిడి సాయిబాబా వారికి అభిషేకాలు,విష్ణు సహస్రనామ పారాయణంతో ప్రత్యేక అభిషేకం, అష్టోత్తర అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు శక్తితివారి,ఆశిష్‌తివారిఆధ్వర్యంలో నిర్వహించారు.షోడశోపచార పూజా కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు,దాతల పేర్లపై గోత్రనామాలతో సంకల్పం చేసి పూజలు నిర్వహించారు.శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్టు సభ్యులు,దాతలు తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ప్రతి గురువారం ఆలయానికి వచ్చే భక్తులకు ట్రస్టు చైర్మన్ జి. శివకుమార్ గౌడ్ మరియు కొడకంచి సుదర్శన్ గౌడ్ సమిష్టిగా అన్నదానం నిర్వహిస్తున్నారు. అనంతరం జి.శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి,సాయంత్రం 6 గంటలకు ధూప హారతి,రాత్రి 8:30 గంటలకు శేజ్ హారతి నిర్వహిస్తామని, భక్తులందరూ పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,ట్రస్టు సభ్యులు జిన్నారం పెద్దగౌని శ్రీనివాస్ గౌడ్,రాజ్యం బిక్షపతి యాదవ్, హనుమంత్ గుప్తా, రమణారెడ్డి,శెట్టిపల్లి బిక్షపతి గౌడ్,గూడూరు సర్పంచ్ నరసయ్య, కొంతాన్‌పల్లి కె.సత్యనారాయణ గౌడ్,శ్రీకాంత్ తదితర భక్తులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనది

### స్వయం స్వపరి పాలన దినోత్సవం లో

### ఉపాధ్యాయ వేషధారణతో విద్యార్థులు



**సదాశివపేట ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి:** ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనదని స్వయం స్వపరిపాలన దినోత్సవం లో అధ్యాయ వేషధారణతో విద్యార్థులు ఒక్కరోజు ఉపధ్యాయులుగా విధులు నిర్వహించి తోటి విద్యార్థులకు పాఠ్య అంశాలు బోధించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి2025-26 విద్యార్థులు పాఠశాల సమయానికి ఉపాధ్యాయ వేషధారణతో తోటి విద్యార్థులకు పాఠ్య అంశాలు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని. ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనదని ఒక్క రోజు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తే ఉపాధ్యాయిని గొప్పతనం తెలిసిందన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం లో కలెక్టర్గా నవనీత. ఈవోగా అఖిల్. ఎంఈఓ గా శరత్. ప్రధానోపాధ్యాయునిగా చిన్న. ఇంచార్జ్ ఉపాధ్యాయులుగా మల్లయ్య. తదితరులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాసులు. ఉపాధ్యాయులు జి శ్రీనివాస్. షర్మిలమేడం. జ్యోతి. అంజుమ్ మేడం తదితర అధ్యాపకులు.స్వయం పరిపాలన దినోత్సవం లో ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థుల వేషధారణ.

# మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### మాచిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా శక్తి డ్వాక్రా భవనం పూజ కార్యక్రమంలో నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి:** మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మాచరెడ్డిపల్లి గ్రామంలో మహిళా శక్తి డ్వాక్రా భవనం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి సి డి సి చైర్మన్ శ్రీ గడిల రామ్ రెడ్డి లు పాల్గొని ప్రారంభించారు వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పేదల సంక్షేమ పథక లు అధికార కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ గౌడ్. ఉప సర్పంచ్ కిష్టమ్మ. వార్డు మెంబర్లు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్. పంచాయతీ కార్యదర్శి నర్సింలు కంబాలపల్లి సర్పంచ్ బాబు. ఇస్రితాబాద్ సర్పంచ్ శ్రీనివాస్ . మాజీఎంపిటిసి మాణిక్ రెడ్డి. మాజీ సర్పంచ్ శ్రీమతి అమృతమ్మ. ఏపీఎంశ్రీనివాసరావు. మాజీ సర్పంచ్ సుధాకర్. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు జగన్ ,జమీల్ మహిళా సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు యువజన నాయకులు పాల్గొన్నారు.మహిళా శక్తి డ్వాక్రా సంఘం భవన నిర్మాణం భూమి పూజలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**ఎస్సై శ్రీనివాస్ గౌడ్**



**పాపన్నపేట (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 26:**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవనీ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించా రు .జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం నార్సింగి ప్రధాన చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారు లు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాల న్నారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సరైన పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. కానిస్టేబుళ్లు ప్రవీణ్, వెంకటేష్, తదితరులు న్నారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన సీఐ



**అల్లాదుర్గం ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

అల్లాదుర్గం.. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని గురువారం సిఐ రేణుక రెడ్డి పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందో బస్తు ఏర్పాట్లు,విధులు నిర్వహిస్తున్న ఎగ్జామినేషన్ సిబ్బంది, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధిత ఆజ్ఞలు అమలు చేస్తున్నామని, పరీక్షా కేంద్రాల వద్ద లోడ్ స్పీకర్లు, మైకులు వాహన హారన్ లు ఉపయోగించరాదని, జిరాక్స్ సెంటర్స్, ఇంటర్నెట్ కేంద్రాలు మూసి ఉంచాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కోరారు.

## గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ లిచంటి స్వామి

**గూడూరు 26 ఫిబ్రవరి ప్రజా జ్యోతిః** గూడూరు మండలం మేజర్



గ్రామ పంచాయతీ పరిధిలో రోళ్లకంటి సురేందర రెడ్డి కుమారుడి వివాహానికి హాజరు ఐనా. గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వంకోడోత్ సునీత జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కోమ్మలు నాయక్ గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ **బిరం శ్రీపాల్ రెడ్డి. గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ లిచంటి స్వామి.** జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి **ఎం డి రసూల్** బ్లాక్ కాంగ్రెస్ అధికారిక ప్రతినిధి **శివరాత్రి సంపత్.** మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్. తదితరులు పాల్గొన్నారు..

# కామదహనన్ని కాలి ప్రాంతాల్లో నిర్వహించాలి

**ఎస్సై, మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన న్యాయవాది భువనేశ్వరి**

**- కమధహన్ని మార్చుటకు అధికారులు స్పందిస్తారా లేదా అనేది రోజురోజుకీ ఉత్కంఠంగా మారుతుంది**

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :**

నారాయణఖేడ్ పట్టణంలోని నాగరెశం గల్లీలో కామహనాన్ని అక్కడినుండి తొలగించి అంగన్వాడి ఓపెన్ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని గురువారంనారాయణఖేడ్ ఎస్సై రావుల శ్రీశైలం కి మరియు ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది ఎం.భువనేశ్వరి మాట్లాడుతూ.కామ దహన భోగి మంటలను నా ఇంటి నుండి మార్వాడి వీధి (ఇంటి నెంబర్ : 1-7 44) వద్ద ఉన్న తగిన ప్రత్యామ్నాయ ప్రదేశానికి మార్చమని న్యాయవాది తెలియజేశారు. మరియు వచ్చేనెల మార్చి 3.వ తేది న. కామా దానం 4.వ తేదీన రంగుల హోలీ సందర్భంగా సామాజిక వ్యతిరేకులు వ్యర్థ పదార్థాలు ఫోర్ వీలర్ టైర్లు, ట్రాక్టర్ లతో భారీ దుంగలను తగలబెట్టకుండా మరియు నా ఇంటి ఆగ్నేయ మూలలో నా దారిని అడ్డుకోకుండా మరియు నా ఇంటి ముందు నాపై నా కుటుంబంపై దుర్భాషలాడకుండా తగిన చర్య తీసుకోవాల్సిందిగా వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. నిరోధించమని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. దయచేసి దీనిని పరిగణించండి. మీరు భోగి మంటలను మార్చి, నా ఇంటి నుండి బయటకు వెళ్ళకుండా నేను వెళ్ళే మార్గాన్ని అడ్డుకోవడం ద్వారా



సామాజిక వ్యతిరేక శక్తులను నిరోధించినట్లయితే, 03 03-2026 మరియు 04-03-2026 తేదీలలో మా ఇంటి ముందు ఇలాంటి జరగకుండా నివారించాలని కొరరు.ఆర్ టి ఐ క్రింద నా కుమారుడు చేసిన ఫిర్యాదు మేరకు తప్పుడు సమాచారం పంపారు పోలీసులు మీరు ఎప్పుడూకూడా దర్యాప్తు సరిగ్గా నిర్వహించలేదు. ఎల్లప్పుడు సామాజిక వ్యతిరేక శక్తులకు రాజకీయ నాయకులకు మద్దతు ఇస్తు, మా ఒక్క మాట కూడా వినలేదు. అందుకు నేను హైకోర్టు ను ఆశ్రయించాల్సి వచ్చింది. రిట్ పిటిషన్ నెంబర్ నంబర్: 4781/ 2026 ఈరోజు ఎస్సై , మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయా శాఖల అధికారులతో సమావేశం

**అల్లాదుర్గం ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**



లిఅల్లాదుర్గం.. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారంన మండల్ లెవెల్ కన్వర్జెన్సీ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ ఆరోగ్య కేంద్ర సమావేశ మందిరములో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సారిక గారి అధ్యక్షతన అంతర్ శాఖల సమన్వయంతో సాంఘిక సంక్షేమ శాఖ, విద్యాశాఖ రెవిన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఆయా హై స్కూల్ హెడ్మాస్టర్స్ ఎంఈఓ , ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా వైద్యులు సారిక మాట్లాడుతూ అంతర్ శాఖల సమన్వయం యొక్క ఆవశ్యకత ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై లోతుగా వివరించారు. అందులో భాగంగా క్రమం తప్పకుండా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పోషకాహారం యొక్క ఆవశ్యకత, రక్తహీనత లాంటి వ్యాధులను అధిగమించుట తదితర వాటిపై పలు సూచనలు చేశారు. స్వచ్ఛమైన తాగునీరు పలు అంశాల మరియు ఆడపిల్లల వ్యక్తిగత పరిశుభ్రత (నెలసరి బహిష్టు) పై సంవత్సరానికి రెండు పర్యాయాలు ఆల్బెండజోల్ మాత్రలు, అనిమియ వ్యాధిని అధిగమించుటకు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఆల్బెండజోల్ మాత్ర ఎంతో ఆవశ్యకతమైనదని తెలిపారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఆరోగ్య బోధకులు, హాస్టల్ వార్డెన్లు ఆయా హెడ్మాస్టర్లు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారిని కలిసిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, చైర్మన్ నాగేష్ శెట్కార్



**కల్హే ర్. 26.ఫిబ్రవరి. ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ఛైర్పర్సన్ నగేష్ కుమార్ శెట్కార్ నేడు దేశ రాజధాని ఢిల్లీ లోని కేంద్ర రహదారి మరియు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి కార్యాలయంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, నారాయణాఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్మర్యాదపూర్వకంగా కలిసి దేశంలో రాష్ట్రంలో సరిహద్దు ప్రాంతమైన నారాయణఖేడ్ అభివృద్ధి కొరకు మరియు పలు అంశాలపై రహదారుల అభివృద్ధి వాటి యొక్క నిధుల గురించి జాతీయ రహదారి 161.బీదర్. నిజాంపేట్.మరియు నితిన్ గడ్కరి విన్నవించడం జరిగింది. నగేష్ శెట్కార్. సురేష్. శెట్కార్.అందించిన సూచనలను సూత్రప్రాయంగా వినినట్లు తెలిపారు.